# సమ్మేళనం తర్వాత మెడిటేషన్ హాల్‌లో డబల్‌విదేశీ అక్కయ్యలు మరియు అన్నయ్యలతో మరియు విశిష్ట వ్యక్తులతో బాప్‌దాదా యొక్క సంభాషణ......13-2-84

ఈరోజు ప్రేమసాగరుడు, శాంతిసాగరుడైన బాబా తన యొక్క శాంతిప్రియ, ప్రేమస్వరూప పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు.బాప్‌దాదా మొత్తం విశ్వాత్మలకు శాంతి మరియు సత్యమైన ప్రేమ కావాలి అనే ఆశ చూసి పిల్లలందరి ఈ ఆశను పూర్తి చేసుకునేటందుకు సహజవిధి చెప్పడానికి పిల్లల దగ్గరికి చేరుకున్నారు. చాలా సమయం నుండి రకరకాల రూపాలతో ఈ ఆశను పూర్తి చేసుకునేటందుకు ఏదైతే ప్రయత్నం చేసారో అది చూసి దయాహృదయుడైన బాబాకి పిల్లలపై దయ వస్తుంది, దాత పిల్లలై ఒక ఘడియ లేదా కొద్ది సయం శాంతిని ఇవ్వండి అని అడుగుతున్నారు.అధికారి పిల్లలు బికారీగా అయ్యి శాంతి మరియు స్నేహం కొరకు భ్రమిస్తున్నారు. భ్రమిస్తూ, భ్రమిస్తూ కొంతమంది పిల్లలు దు:ఖీగా అయిపోయారు. విశ్వంలో అవినాశి శాంతి వస్తుందా? అనే ప్రశ్న వస్తుంది. సర్వాత్మలలో నిస్వార్ధమైన, సత్యమైన స్నేహం ఉంటుందా? అని.

పిల్లల యొక్క ఈ ప్రశ్నకు జవాబు చెప్పడానికి బాబా స్వయం రావల్సి వచ్చింది. బాబా పిల్లలకు ఇదే శుభవార్త చెప్పడానికి వచ్చారు - నా పిల్లలైన మీరే రేపు వచ్చే శాంతి మరియు సుఖమయ ప్రపంచానికి యజమానులు , సర్వాత్మలు సత్యమైన స్నేహం యొక్క సూత్రంలో బంధించబడి ఉండేవారు, శాంతి మరియు ప్రేమ మీ జీవితంలో విశేషంగా ఉండేవి, ప్రియమైన ప్రపంచం, సుఖమయ ప్రపంచం, జీవన్ముక్తి ప్రపంచం ఇలా ఏదైతే ఆశ పెట్టుకుంటున్నారో, ఇలా ఉండాలి అని ఏదైతే ఆలోచిస్తున్నారో ఆ ప్రపంచానికి మీరే రేపు యజమానులు అని. ఈరోజు ఆ ప్రపంచాన్ని తయారుచేసుకుంటున్నారు మరియు రేపు మరలా ఆ ప్రపంచంలోనే ఉంటారు. రేపటి విషయమే. మీ యొక్క ఈ భూమియే రేపు స్వర్గభూమిగా అవుతుంది మర్చిపోయారా? మీ రాజ్యం సుఖ, సంపన్న రాజ్యంగా ఉంటుంది, అక్కడ దు:ఖం, అశాంతి అనేవి నామమాత్రంగా కూడా ఉండవు, అప్రాప్తి అనేది ఉండదు. అప్రాప్తియే అశాంతికి కారణం మరియు అప్రాప్తికి కారణం అపవిత్రత. ఎక్కడ అపవిత్రత ఉండదో అక్కడ అప్రాప్తి ఎలా ఉంటుంది? ఏదైతే కోరిక ఉందో, ఏవైతే ప్లాన్స్ ఆలోచిస్తున్నారో అవి ప్రత్యక్షంలోకి వస్తాయి. ఈ డ్రామా యొక్క నిర్ణయం అనేది స్థిరంగా, అచంచలంగా ఉంటుంది. దీనిని ఎవరూ మార్చలేరు. తయారైపోయి ఉంది. బాబా ద్వారా క్రొత్తరచన అయిపోయి ఉంది. మీరందరు ఎవరు? క్రొత్తరచనకు పునాదిరాయి మీరే. మిమ్మల్ని మీరు అటువంటి పునాదిరాళ్ళగా భావిస్తున్నారు కనుకనే ఇక్కడికి వచ్చారు కదా! బ్రాహ్మణులు అంటే క్రొత్త ప్రపంచానికి ఆధారమూర్తులు. బాప్‌దాదా ఈవిధమైన ఆధారమూర్తి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. బాప్‌దాదా కూడా ఓహో నా గారాభమైన, ప్రియమైన, మధురాతి,మధురమైన పిల్లలు అని పాట పాడుతున్నారు.మీరు కూడా పాట పాడుతున్నారు కదా! మీరు నీవు మావాడివి అంటారు మరియు బాబా కూడా మీరు నావారు అని అంటున్నారు. చిన్నతనంలో ఈ పాటలు చాలా పాడేవారు కదా! (ఇద్దరు, ముగ్గురు అక్కయ్యలు ఈ పాట పాడారు మరియు బాప్‌దాదా దానికి బదులు ఇస్తున్నారు).

Created by Universal Document Converter

బాప్‌దాదా అయితే మనస్సు యొక్క ధ్వని వింటారు. కంఠ ధ్వని ఎలా ఉన్నా మనస్సు యొక్క ధ్వనిని చూస్తారు. బాబా అయితే పాట తయారుచేసారు మరియు పిల్లలు పాడారు. మంచిది. ( కొంతమంది అక్కయ్యలు, అన్నయ్యలు క్రింద హాల్‌లో మరియు ఓంశాంతి భవనంలో మురళి వింటున్నారు ) క్రింద కూడా చాలా మంది పిల్లలు కూర్చున్నారు. స్నేహమయి ముఖాలు మరియు మధురాతి,మధురమైన నిందలు బాప్‌దాదా వింటున్నారు.పిల్లలందరూ మనస్సుతో లేదా ప్రాణంతో, దయ లేదా ప్రేమతో విశ్వసేవా పాత్రను అభినయించారు. బాప్‌దాదా అందరి సంలగ్నతననుసరించి, స్నేహం యొక్క ఊయలలో ఊపుతూ శుభాకాంక్షలు ఇస్తున్నారు. జీవిస్తూ ఉండండి, ముందుకు వెళ్తూ ఉండండి, ఎగురుతూ ఉండండి, సదా సఫలంగా ఉండండి అని. అందరి స్నేహం యొక్క సహయోగం విశ్వకార్యాన్ని సఫలం చేసింది. ఒకొక్క పిల్లవాని ప్రేమతో నిండిన శ్రమను బాప్‌దాదా రాత్రి పగలు వర్ణన చేస్తూ ఉన్నా కానీ తక్కువ అయిపోతుంది.ఎలా అయితే బాబా యొక్క మహిమ అపరమపారమైనదో అదేవిధంగా బాబా యొక్క సేవాధారి పిల్లల యొక్క మహిమ కూడా అపరమపారమైనది. ఒకే సంలగ్నత, ఒకే ఉత్సాహం, ఒకే ధృఢసంకల్పం ఉంది - మేము విశ్వం యొక్క సర్వాత్మలకు శాంతి యొక్క సందేశం తప్పకుండా ఇవ్వాలి అని. ఈ సంలగ్నతకు ప్రత్యక్షస్వరూపంగా సఫలత లభిస్తుంది మరియు సదా లభిస్తూనే ఉంటుంది. దూరంగా ఉన్నవారు కూడా సమీపంగానే ఉన్నారు. క్రింద కూర్చోలేదు కానీ బాప్‌దాదా యొక్క నయనాలలో ఉన్నారు. కొంతమంది ట్రైన్‌లో, కొంతమంది బస్సులో వెళ్తున్నారు కానీ అందరు బాబాకి జ్ఞాపకం ఉన్నారు. వారి మనస్సు యొక్క సంకల్పం కూడా బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది. మంచిది.

బాబా ఇంటికి అతిధిగా అయ్యి రాలేదు కానీ మహానాత్మగా అయ్యేటందుకు వచ్చారు. బాప్‌దాదా అందరిని ఐ.పిగా మరియు వి.ఐ.పిగా చూడటంలేదు కానీ ప్రియమైన పిల్లలుగా చూస్తున్నారు. వి.ఐ.పిలైతే వస్తారు మరియు కొద్ది సమయం చూసి, విని వెళ్ళిపోతారు కానీ పిల్లలు సదా హృదయంలో ఉంటారు. ఎక్కడికి వెళ్ళినా కానీ ఉండేది హృదయంలోనే. మీ ఇంటికి లేదా బాబా ఇంటికి వచ్చినందుకు శుభాకాంక్షలు. బాప్‌దాదా పిల్లలందరినీ మధువనం అంటే తమ ఇంటికి శృంగారం అని భావిస్తారు. పిల్లలు ఇంటికి శృంగారం. మీరందరు ఎవరు? శృంగారం కదా! మంచిది.

ఈవిధంగా సదా ధృఢసంకల్పధారులకు, సఫలతా సితారలకు, సదా హృదయసింహాసనాధికారులకు, సదా స్మృతి మరియు సేవ యొక్క సంలగ్నతలో ఉండేవారికి, క్రొత్త రచనకు ఆధారమూర్తులైన వారికి, విశ్వానికి సదాకాలికంగా క్రొత్త వెలుగుని, క్రొత్త జీవితాన్ని ఇచ్చేవారికి, సర్వులకు సత్యమైన స్నేహాన్ని అనుభవం చేయించేవారికి, స్నేహి, సహయోగి, నిరంతర సాతీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter